ఎ. ఐ. సి. సి. సమావేశంలో
గాంధీజీ ఉపన్యాసం
—1-వ పేజీ

భారత దేశంలో
బ్రిటిషు పరిశ్రమ
—3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316489

బొంబాయి సమావేశ
దృశ్యాలు
—4-వ పేజీ

దక్షిణాఫ్రికా ప్రభుత్వవిధాన
ఖండన
—1-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd No. 1118. Vol. 33 | TUESDAY 9th July 1946 No. 85 | వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao.

"ఏరోజు ప్రజాపరిషత్తు నిరుపయోగం అని గ్రహిస్తే ఆరోజే దాన్ని నిర్మూలిస్తాం"

ఎ. ఐ. సి. సి. సమావేశంలో గాంధీ, ఆజాద్, నెహ్రూ ప్రభృతుల ప్రసంగాలు

అధికార తీర్మానానికి అధికసంఖ్యాకుల ఆమోదం

లోపాలను సవరించగల శక్తి సభ్యులకు గలదని మహాత్ముని ప్రకటన

బొంబయి, జులై 7: కాంగ్రెస్ పథకాన్ని అంగీకరించలేదు. కేవలం ప్రజాపరిషత్తులో పాల్గొనడానికి మాత్రమే కాంగ్రెస్ నిర్ణయించింది. ఏక్షణంలో అయితే ఈ పరిషత్తు నిరుపయోగమైనదని కాంగ్రెస్ గ్రహిస్తుందో ఆక్షణంలో పరిషత్తునుండి వైదొలగి అట్టి పనికిమాలిన పరిషత్తును కాంగ్రెస్ సంహారంచేస్తుంది.

ప్రజాపరిషత్తులో పాల్గొన్నందువల్ల వచ్చేనష్టం ఏమీలేదు. దీనిద్వారా పొందగల ఫలితాలను పొందవచ్చును. ఏమీ ఫలితంలేదని తెలుసుకొన్నప్పుడు మరోమార్గాన్ని అనుసరించవచ్చును. ఈ పరిషత్తు ఆదర్శప్రాయమైనది కాదు. లోపరహితమైనది కాదు. భారతీయు లింతకాలంగా కోరుతున్నది ఇలాంటి పరిషత్తు కాదు. అయినా గమ్యస్థానాన్ని చేరుట కీసాధనము ఎంతవరకు ఉపయోగించునో విచారించుటవల్ల రానున్న ప్రమాదం ఏమీలేదు. అథవా ప్రమాదాలున్నా సత్యాగ్రహి ప్రమాదాలున్నవని జంకడు. ధైర్యంతో, ఆత్మబలంతో ఆ ప్రమాదాలను ప్రతిఘటిస్తాడు.

ఈ ప్రజాపరిషత్తును బ్రిటిష్‌వారు ఏర్పాటుచేస్తున్నారని భావించడం తప్పు. ప్రజాపరిషత్తును భారతీయులకు పారితోషికంగా ఇచ్చి రమ్మని, బ్రిటిష్‌ప్రభుత్వం ముగ్గురు మంత్రులను ఈదేశం పంపలేదు. భారతీయులు ఇంతకాలంగా సాగించిన పోరాటఫలితంగానే నేడీ ప్రజాపరిషత్తు ఏర్పడుతూ ఉన్నది. తమ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనుటకు భారతీయులు స్థిరసంకల్పులై ఉన్నారని బ్రిటిష్ కార్మికప్రభుత్వం గుర్తించింది. శాంతిపద్ధతులపై అధికారాన్ని భారతీయులకు వప్పగింత పెట్టడమా? లేక బల, దౌర్జన్య ప్రయోగంవల్ల భారతీయులు సంపాదించుకొనుటకు వీలుచేయడమా? అన్నప్రశ్నలు బ్రిటిష్‌ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నాయి. వివేకంతో బ్రిటిష్‌వారు మొదటిమార్గాన్నే అనుసరించారు.

పండిట్ జవహరలాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ, మౌలానా ఆజాద్, కాంగ్రెస్ కార్యవర్గ ఢిల్లీ తీర్మానాన్ని సమర్థిస్తూ, నేటి అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశంలో పైవిధంగా చెప్పారు.

నాయకుల ఉపన్యాసాలలో వెనుకటి ఆత్మవిశ్వాసం, తా మనుసరింపదలచిన మార్గం లక్ష్యసిద్ధికి ఉపకరించగలదనే ధైర్యం, ఆశ ఎక్కడా గోచరించలేదు. ఈ ప్రతిపాదనల నిరాకరించి చేసేదేమిటి అని మౌలానా ఆజాద్ నిన్న ప్రారంభంలోనే ప్రశ్నించాడు. అదే అసలు పరిస్థితులను స్పష్టంచేస్తున్నది.

కార్యవర్గ ఢిల్లీ తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ ఆమోదిస్తుందన్నది. అందరూ అనుకున్నదే. కాని హాజరైనవారిలో తీర్మానానికి ప్రతికూలంగా 51 మంది వోటుచేయడం కొంతమందికి ఆశ్చర్యం కలగించింది. కాంగ్రెస్ వామపక్షబలాన్ని అలక్ష్యం చేయడానికి వీలుగాదని స్పష్టమైంది. అందుచేతనే నెహ్రూ ఏర్పాటుజేసే కొత్త కార్యవర్గంలో కాంగ్రెస్ సోషలిస్టులకు కనీసం రెండుస్థానాలైనా ఉంటవనుకొంటున్నారు.

కమిటీ సమావేశం నిన్నా, ఇవాళా కలసి 12 గంటలు జరిగింది. మొత్తం 22 మంది చర్చల్లో పాల్గొన్నారు. వీరిలో 10 మంది తీర్మానాన్ని ఎదిరిస్తూ ప్రసంగించారు. రాత్రి 8-30 గంటలకు జాతీయ గీతాగానంతో సమావేశం ముగిసింది.

ప్రధానతీర్మానంపై వోట్లు వివరాలుచూస్తే 204 మంది అనుకూలంగానూ, 51 మంది ప్రతికూలంగానూ వోటుచేసినట్లు కనిపిస్తుంది. తెలుగు ప్రతినిధులలో ఒకరు తటస్థంగా ఉన్నారు. అల్లూరి సత్యనారాయణగారు తీర్మానానికి ప్రతికూలంగా వోటుచేశారు.

దక్షిణాఫ్రికా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

మొత్తంమీద ఈ సమావేశం చాలా చప్పగా ఉందనే చెప్పాలి. బొంబాయిలో జరిగిన ఇతర ఎ. ఐ. సి. సి. సమావేశాలకూ ఈ సమావేశానికీ ఎక్కడా పోలికేలేదు. ఉపన్యాసాలూ అలాగే ఉన్నాయి. సభ్యుల ఉత్సాహము అలాగేఉంది. కాని చేసిన నిర్ణయంమాత్రం అత్యంత ప్రధానమైంది. 40 కోట్ల భారతీయుల భవిష్యత్తు నిర్ణయమైంది!

సమావేశానికై బొంబయి స్టేషన్లో ... మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారికి స్వాగతోపచారాలు.

శుక్రవారంనాటి ప్రార్థనసమయంలో మనిషుని వహ్వులతోనే భంగీలను అభినయిస్తున్న గాంధీమహాత్ముడు.

శాంతిసమావేశం వాయిదా పడేట్లు చేయడానికి రష్యా యత్నం

విదేశాంగమంత్రుల సమావేశంలో మోలటావ్ ధోరణిపై పరిశీలకుల అభిప్రాయం

పారిస్, జూలై 7: అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు రేపు పొద్దునా మధ్యాహ్నము రెండుసార్లు సమావేశం అవుతారని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాశాడు.

శాంతిసమావేశం సందర్భంలో ఆయా రాజ్యాలకు పంపవలసిన ఆహ్వానాలతో కార్యక్రమనిబంధనలను పంపకుండావుండడానికి సోవియట్ విదేశాంగమంత్రి మోలటావ్ ససేమిరా ఒప్పుకోనందువల్ల గడచిన మూడురోజులలో పెంపొందిన గందరగోళాన్ని సర్దుబాటు చేయడమే వారి తక్షణ కర్తవ్యం.

గడచిన రెండురోజుల చర్చల ఫలితంగా రెండు అంశాలు స్పష్టం అయాయి. (1) కార్యక్రమనిబంధనలను నిర్ణయించుకొనే స్వేచ్ఛను శాంతి సమావేశానికివ్వడం మోలటావ్‌కు ఇష్టంలేదు. అట్లా ఇవ్వడం జరక్కుండా చేయడానికి అతడు కృతనిశ్చయుడై ఉన్నాడు. (2) బ్రిటన్, అమెరికాల విదేశాంగ మంత్రులు, బెవిన్, బైర్నస్‌లు, శాంతి సమావేశానికే ఆ స్వేచ్ఛను ఇచ్చితీరాలన్న విషయంలో ఇంత పట్టుదలగా మాట్లాడుతున్నారు. శాంతి సమావేశం తేదీ విషయంలో గానీ, నిబంధనలు తయారు చేసుకొనే సందర్భంలో శాంతి సమావేశానికి ఉండవలసిన స్వేచ్ఛ విషయంలో గానీ ఎవరూ పట్టు ఉపసంహరించకుండా చూడాలని వారు కృతనిశ్చయులై ఉన్నారు.

గత రెండు సమావేశాలలోనూ మోలటావ్ నిబంధనల విషయంలో తన సూచనకు ఆమోదం పొందడానికంటే, ఆహ్వానాలుపంపే విషయంలో సమాధానంకుదరకుండా ఉండేందుకే ఎక్కువ శ్రద్ధ వహించాడని పరిశీలకుల అభిప్రాయం.

ఇంతకీ ఆహ్వానాలు పోకుండా చేయ ప్రయత్నించడంలో రష్యా అసలు ఉద్దేశం ఏమిటో ఎవరికీ అంతుపట్టలేదు. అయితే, నిజమైన అధికారం యావత్తూ అగ్రరాజ్యాల చేతులలో ఉండేటట్లు చేయడమే రష్యా ఎప్పుడూ అనుసరిస్తున్న విధానమనీ ఇదికూడా అందులో భాగమేననీ ఒక సమాధానం కనపడుతోంది.

పరిశీలకులు మరోసమాధానం చూపెడుతున్నారు.

మోలటావ్ శాంతిసమావేశం ప్రారంభం కావలసిన తేదీ నిర్ణయానికి ఒప్పుకొనీ, అందుకు బదులుగా ఇటలీ చెల్లించవలసిన నష్టపరిహారాల సమస్య తనకు తృప్తికరంగా పరిష్కారం చేయించుకోదలచుకొన్నాడు. ఒప్పుకోకపోతే ఏదో సాకుచెప్పి, ఆ సమావేశం వాయిదాపడేట్లు చేయాలనే ఉద్దేశంతో ఆహ్వానాలు పోకుండా అడ్డం పెడుతున్నాడు.

రష్యన్ల ధోరణి ఇట్లావుండగా శాంతి సమావేశం విషయంలో సమాధానం ఎట్లా కుదురుతుందో చెప్పడం కష్టమే. మొత్తం మీద అంతా మోలటావ్ చేతుల్లో ఉంది.

పోతే చైనాను ఆహ్వానించే రాజ్యాలలో ఉంచడమా మానడమా అన్నది ఇంకా తేలని సమస్య. చైనాను ఉంచరాదని రష్యన్లు చెప్పే అభ్యంతరాలలో మార్పేమీ రాలేదు.

బ్రిటిష్ జనరలెలక్షన్

1950 సంవత్సరమున జరుగును

మాన్చెస్టర్, జులై 7: మాన్చెస్టరులో జరిగిన కార్మికుల ప్రదర్శనంలో మాట్లాడుతూ ఇంగ్లాండు జేమ్సలిస్సూరెన్సు మంత్రియైన జేమ్సు గ్రిఫిత్సుగారు యీమారి జనరలెలక్షను 1950 వ సంవత్సరమున మేనెలలో జరగడానికి నిశ్చయమైనదని తెలిపారు. ఈ నిశ్చయమును లార్డు ప్రెసిడెంటు అయిన ఆర్థర్ గ్రీన్‌వుడ్‌గారు చేశారట.

ప్రభుత్వంవారు దేశఆర్థిక పునర్నిర్మాణమును మూలమట్టంనుండి సంస్కరించడానికి క్రింది వరసనుంచి పైవరసవరకూ ఏకేటా క్రమేణా చేయడానికి పూనుకున్నారనికూడా వీరు తెలియజేశారు.

రాయిటర్

'క్విట్ ఇండియా' తీర్మానమే సర్వదా కాంగ్రెస్ సంస్థకు ప్రాతిపదిక

బొంబైసభలో నూత్న రాష్ట్రపతి తొలిప్రసంగం

బొంబై, జూలై 7: దాదాపు లక్షకుపైగా ప్రేక్షకులు చేరిన బహిరంగ సమావేశంలో పండిట్ నెహ్రూ ఈరోజు ఉపన్యసించాడు. రాష్ట్రపతి అధికారాన్ని స్వీకరించిన తర్వాత జవహర్లాల్ ఇక్కడ ఉపన్యసించడం ఇదే మొదటిసారి.

అఖిలభారత కాంగ్రెసు కమిటీ 1942 ఆగష్టులో ఆమోదించిన 'క్విట్ ఇండియా' తీర్మానవిధానానికే కాంగ్రెసు ఇప్పటికి అంటిపెట్టుకొనేవున్నదని నెహ్రూ తెలియజేశాడు. కాంగ్రెసు ఏ నిర్ణయాలను చేసినప్పటికి, ఆ విధానానికి అనుగుణంగానే వుంటువచ్చాడు. బొంబై రాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు ఏర్పాటు చేసిన పతాకవందనోత్సవ సమయంలో ఈసభ జరిగింది.

"ఇన్ని సంవత్సరాలనుంచి ఏ లక్ష్యం కోసం పోరాడుతున్నామో ఆ లక్ష్యం సిద్ధించేవరకూ, కాంగ్రెసు "క్విట్ ఇండియా" విధానాన్నే అనుసరిస్తుంది. ఈ విధానాన్ని దృష్టిలో వుంచుకొనే అన్ని నిర్ణయాలను చేస్తుంది. సంపూర్ణ స్వాతంత్ర్యమనే ప్రధాన వాంఛ ప్రాతిపదికగా పెట్టుకొనే పని చేస్తుంది", అని నెహ్రూ విశదీకరించాడు.

ప్రస్తుతం ఏ. ఐ. సి. సి. సమావేశం ఎదుర్కొన్న సమస్యలనుగురించి ఇలా తెలియజేశాడు: "బ్రిటిష్‌ప్రభుత్వం చేసిన ఒక ప్రతిపాదనను అంగీకరించడమూ, తోసి

4 వ పేజీ చూడుడు.

"విజయం మన హస్తగతమైంది"

సమావేశ వివరాలు

అఖిలభారత కాంగ్రెసు కమిటీ రెండవ రోజు సమావేశం 7 వ తేదీ అపరాహ్ణం 2 గంటలకు సరిగ్గా ప్రారంభమైంది. గాంధిజీ 2-15 కు వచ్చారు. సభ్యులందరూ గౌరవ పురస్సరంగా నిలబడి మహాత్మునకు స్వాగతం ఇచ్చారు.

గాంధిజీ రావడానికి పూర్వం బీహారు ప్రతినిధి సురేశచంద్ర మిశ్రగారు తీర్మానాన్ని ఎదిరిస్తూ మాట్లాడారు. బ్రిటిషు ప్రతిపాదనలలోని రాష్ట్ర వర్గీకరణ భారత దేశ సహజ అభివృద్ధిని అరికడుతుందన్నారు. రాష్ట్రాలు విడిగా ఎంత తీవ్రంగా ప్రతిఘటించినా వర్గ రాజ్యంగాన్ని ఏర్పాటుచేయడానికి ముస్లింలీగ్ విశ్వ ప్రయత్నం చేస్తుందనీ, బి. సి. గ్రూపులలో ముస్లింలీగ్ కే మెజారిటీ ఉంటుందనీ, రాష్ట్రాలు నిర్బంధంగా వర్గాలలోకి చేర్చబడితే అవర్గాలనుంచి బయటపడటం దుస్సాధ్యం అనీ, ఈ ఏర్పాటువల్ల అస్సాంకు అపార నష్టం కలుగుతుందనీ ఆయన వాదించారు.

తరువాత గాంధిజీ పూర్తిగా ఒకగంట సేపు ఉపన్యసించాడు. ప్రజాపరిషత్తులో కాంగ్రెస్ పాల్గొనడం, దక్షిణాఫ్రికాలో భారతీయుల సత్యాగ్రహంగురించే ముఖ్యంగా మాట్లాడాడు. (దక్షిణాఫ్రికా తీర్మానం, గాంధిజీ ఉపన్యాస భాగం వేరె ప్రకటింపబడింది.)

గాంధీజీ ఉపన్యాసము

ప్రజాపరిషత్తును పూర్తిగా వినియోగించుకునీ, దాన్నుండి పొందగలిగిన మంచిని యావత్తూ పొందడానికి ప్రయత్నించవలెనని గాంధిజీ ప్రారంభంలో విజ్ఞప్తి చేశారు. సరియైన దృక్పథంతో, అసలు మార్గాన్ని అనుసరించి పనిచేస్తే నూటికి నూరుపాళ్లు స్వదేశ రాజ్యాంగ విధానాన్ని తయారు చేయగలమనే విషయంలో తన కేమాత్రం సందేహ

(2-వ పేజీచూడుడు)

భారతీయులయెడల ద. ఆఫ్రికా ప్రభుత్వ వైఖరి ఖండన

అ. భా. కాంగ్రెస్ కమిటీలో గాంధిజీ ప్రసంగం

సత్యాగ్రహులకు సానుభూతి తెల్పుతూ తీర్మానం

బొంబాయి, జూలై 7: ద. ఆఫ్రికాలో భారతీయులకు ప్రతికూలముగా తీసికొనబడినచర్యలను తీవ్రముగా నిరసించు తీర్మానము నొకదానిని నేడు ఏ. ఐ. సి. సి. వారు ఏకగ్రీవముగా ఆమోదించిరి. ఆ దేశములో నివాసమేర్పరుచుకొన్న భారతీయుల రెసిస్టెన్స్ సభవారు సానుభూతి తెలిపి, సాధ్యమైనంత సహాయము గావింపవాగ్దానము చేసిరి.

తీర్మానమును శ్రీమతి సరోజినీనాయుడు ప్రతిపాదించెను. పండిత గోవిందవల్లభ పంతుగారు అనువదించిరి.

గాంధిమహాత్ముడు ముచ్చటించుచు ద. ఆఫ్రికాలో భారతీయులను కూలీలుగా చూచుచున్నారని చెప్పెను. ఇదివరలో భారతీయులను అత్యంతము ప్రశంసించి యుండిన జనరల్ స్మట్సు భారతీయుల ప్రాథమిక హక్కులను తొలగించు చర్యల నెట్లు సమర్థించుచుండెనో తెలియుట లేదని వాక్రుచ్చెను.

మహాత్ముడు నాటిన బీజము మహావృక్షమైనది

శ్రీమతి సరోజినిదేవి తీర్మానమును ప్రతిపాదించుచు యిట్లుచెప్పెను. "సామ్రాజ్యతత్వానికి 3 నెలల కొకసారి విధించిదని నా కిష్టమైతే తండ్రివలె వచ్చినది (స్మట్సు అను పేరుల) ప్రస్తుత సమస్యకంటె చాల చిన్న సమస్య సందర్భమున చాలా సంవత్సరముల క్రిందట గాంధిమహాత్ముడు నాటిన సత్యాగ్రహ బీజము నేడు శాఖోపశాఖలు కల మహావృక్షమైనది. చాలా సంవత్సరముల క్రిందట మహాత్ముని నాయకత్వమున నడిచిన ద. ఆఫ్రికా భారతీయులు తమ పౌరసత్వ హక్కులను నిలుపబెట్టుటకును; తీవ్రమగు జాతి విచక్షణను ప్రతిఘటించి పోరుటకును మరల సత్యాగ్రహము గావించుచున్నారు. జాత్యహంకారమును జాతిపై మమ్మూతును ప్రతిఘటించుట కొరకు. ఆఫ్రికా భారతీయులు సత్యాగ్రహము చేపట్టిరి. ఈ సమస్య ప్రపంచమునందలి రంగుజాతులన్నింటికి సంబంధించినది. ఇటీవలజరిగిన రాజ్యాంగ విధానములు సఫలము గాకుండ

రోజులు వారింపకుండినచో ద. ఆఫ్రికా సమస్య అత్యంత ప్రాముఖ్యము వహించియుండెడిది; సభవారు తమకాలము సంతటిని ఈ సమస్యా విచారణకై వినియోగించి యుండెడివారు. భారత దేశము ద. ఆఫ్రికా భారతీయులకు ఉన్నతపదములో మెలగుచున్న దేశము మాత్రమే. వారి జీవితపద్ధతి చాలవరకు పాశ్చాత్యమైయున్నది. ఇపుడటికి వారియొక్క విధము మాత్రమున్నారు. కూలీలని పిలుచుచున్నారు. భారతప్రజలకు యిక్కడ స్వపరపాలనము లేకపోవుటచేతనే తికముగా నొప్పడుట తప్ప మరేమియును వారు ద. ఆఫ్రికాయందలి తమ స్వజనమునకు సహాయము చేయలేకున్నారు. సహాయము చేయుటలో మనకు గల పరిమితులను పక్షిగా ఆఫ్రికా భారతీయులు గ్రహింగియున్నారు; భారతదేశము స్వతంత్రమగు సమయమునకై ఆ కుతతో యెదురు చూచుచున్నారు."

ద. ఆఫ్రికా ప్రభుత్వ కృతఘ్నత

తీర్మానము ననువదించుచు పండిత గోవిందవల్లభ పంతుగా రిట్లు చెప్పిరి: "ద. ఆఫ్రికా భారత సమస్య కేవలము స్థానిక సమస్యకాదు. మరియొక ప్రపంచ మహా సంగ్రామమునకు దానిలో బీజములు కలవు. భారతీయులకును, భారతదేశమునకును గౌరవప్రదమగు విధమున ఈ సమస్య పరిష్కరింప బడనియెడల మహాసంక్షోభము తప్పదు. బోయరు భారతీయులకు ప్రతికూలముగా నుండిరని, భారతీయులు హింసలు పెట్టుచుండిరని బోయరు యుద్ధ సమయమున ద. ఆఫ్రికా బ్రిటిషువారు చెప్పుచుండిరి. కాని యిప్పుడు అప్పటి బ్రిటిషువారే భారతీయులకు ఉపద్రవకారులుగాను, భారతదేశ గౌరవప్రతిష్ఠను భంగకారులుగాను వున్నారు. మొదట కూలీలుగా ఆదేశమునకు భారతీయులు వెళ్ళినపుటికి అహ్వానమునుపుచున్నారు. నేటినాటికి అవమానకరముగనున్నది. మొదటనార్థిక

4 వ పేజీ చూడుడు

సర్. సి. ఆర్. రెడ్డిగారిని ఎన్నుకోవాలి

ఆంధ్రమహాసభ కార్యదర్శి సూచన

సంటూరు, జూలై 7: ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి జి. వి. పున్నయ్యశాస్త్రిగారు ఈ కింది తంతివార్త నిస్తున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు సుప్రసిద్ధ రాజ్యాంగవేత్తగా విశేష అనుభవాన్ని గడించినారు; శాసనసభ్యుడుగా మంచిదిట్ట అనిపించుకున్నారు. భారతదేశ రాజ్యాంగ పరిషత్తులో వీరు వుండితీరాలి.

ఈ క్లిష్ట సమయంలో వీరు దేశానికి విశేషమైన సేవచేసి సహాయపడడానికి అవకాశం వున్నది. రాజ్యాంగపరిషత్తుకు వీరిని మద్రాసురాష్ట్రీ అభ్యర్థిగా ఎన్నుకున్నట్లయితే కాంగ్రెసుపార్టీ దేశానికి సహాయపడిన దవుతుంది.

చాలీచాలని రేషన్లు

ఒక విషాద సంఘటన

హిందూపురం, జూలై 5: హిందూపురము మునిసిపాలిటీకి చెందిన శ్రీకంఠపురము అను వార్డులో భర్తలేని ఈరక్క అనునామె, నలుగురు బిడ్డలు కలిగియుండి తాను కూలికి పోయియుండిన సందర్భమున బిడ్డలు ఆకలిగొన్నవారై తినను యేమియు దొరకక, మామూలుగా వూరి బయట పొలాల్లో ఆకులలములు గొనివచ్చి వుడికించి పంచుకోవడంలో తమలో తాము దెబ్బలాడుకొని ఆకలి యెక్కువైనందున వుడికిన ఆకును తిన్నారు. చిన్నపిల్లవాడ ఆకు చేదుగా వుందని మారాంచేయుచున్నందున చిన్న వెంకడు అను ప్రక్కయింటి యతను సదరు వుడికిన ఆకును తానూ తీసికొని సదరీ పిల్లవాని ఎదుట ఆకు చేదులేదని తిన్నాడు. (అతనికి ఒక భార్య (16) ఒక బిడ్డకలదు.) ఆకుతిన్న కొంత ప్రొద్దుకు యింటివారందరూ, చిన్న వెంకడు అనువాడూ కూడా ఆయాసం ఎక్కువవుతూ వుందని పండుకొని మరి కొంత ప్రొద్దుకు వెంకడు, సదరి పిల్లలలో 13 సం॥ల ఆడబిడ్డ చనిపోయినారు. అంతలో వారితల్లి వచ్చి తక్కినపిల్లలను స్థానిక ఆసుపత్రికి తీసికొనివచ్చెను. డాక్టరు పిల్లవారికి వాంతి, భేదుల కియ్యడముద్వారా తక్కిన పిల్లల చావును తప్పించినారు. వారు యేవిధమైన ఆకులుతిన్నదీ తెలియలేదు. వారంలో తమకువచ్చు రేషనులో 3 రోజులు మాత్రమే తిండికిజరిగి, తక్కిన 4 రోజులలో తిండికిలేక ఆకులలములు తినడం పరిపాటి అయిపోయింది.

ఇండియాలో ట్రాక్టరు పరిశ్రమ

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, జూలై 5: న్యూఢిల్లీ సమీపంలో ఉన్న పూసా ప్రతిష్టాపనవద్ద మోటారు ట్రాక్టరుల నిర్మాణ పరిశ్రమకు అంకురార్పణ చేయబడుచున్నది. యుద్ధావసరములకు తెప్పించగా మిగిలిపోయిన ట్రాక్టరులను ఒకవంద ఇటీవల ఇండియా గవర్నమెంటువారు కొన్నారు. ఈ ట్రాక్టరులను బాగుచేస్తేనేగాని అవి వ్యవసాయపు పనులకు అక్కరకురావు. ట్రాక్టరులను మరమ్మతు చేసే కార్ఖానా నొకదానిని ఇండూరులో అమెరికనులు ఏర్పాటుచేసిరి. దానిని కూడా ఇండియా గవర్నమెంటువారు కొని ఆ కార్ఖానాను న్యూఢిల్లీకి మార్చిరి. ఈకార్ఖానాలో పనిచేయుటకు అమెరికను ప్రవీణులనే ఇండియా గవర్నమెంటువారు నియమించిరి. ఈ అమెరికను ప్రవీణుల క్రింద భారతీయులను తర్ఫీయతు చేయిస్తారు. ఈ ట్రాక్టరులు 1946 సం॥ బాగుచేయబడగలవు.

ఇండియా గవర్నమెంటువారు 4 పెద్ద బెస్తనావలను కొన్నారు. రెండింటిని ఇంగ్లాండునుండియు, రెండింటిని అమెరికానుండియు కొన్నారు. ఈ బెస్తనావలతో ఇండియాలోని చేపలుపట్టు పరిశ్రమను వృద్ధిచేయదలంచిరి.

'అందరూ హిందుస్థాని నేర్చుకోవాలి'

ప్రార్థనసభలో గాంధిజీ సందేశం

బొంబై, జూలై 7: ఈ రోజు ఏ. ఐ. సి. సి. సమావేశంలో మహాత్ముడు దాదాపు 60 నిమిషాలసేపు ప్రసంగించాడు. సాయంత్రం 5 గంటలకు హరిజనవాడకు తిరిగి చేరుకున్నాడు.

ఈ రోజు ప్రార్థనానంతరం ప్రేక్షకులకు గాంధిజీ సందేశాన్ని చదివి వినిపించడమైనది. ఈ సందేశాంశం ఇది:

"వాతావరణం తెరపి ఇచ్చి ఆరుబైట భగవత్ప్రార్థన జరపడానికి వీలైనందుకు సంతోషిస్తున్నాను. సమష్టిప్రార్థనాభ్యాసాన్ని అలవరుచుకుంటారని ఆశిస్తున్నాను. మన రాష్ట్రభాష అయిన హిందూస్థానీని మీరందరూ నేర్చుకోవడం అవసరమని హెచ్చరిస్తున్నాను. జాతీయభాష లేకపోతే, మనలను మనం భారతీయులమని చెప్పుకోడానికే వీలుండదు."

మహాత్మునికి ఇది మౌనవ్రతదినం కాబట్టి సందేశాన్ని చదువడమైనది.

రాజన్‌బాబు అస్వస్థత

పాట్నా, జూలై 7: డా॥ రాజేంద్రప్రసాద్‌గారు గడచిన నాల్గురోజులనుంచి ఇన్‌ఫ్లూయెంజాతో బాధపడుతున్నారు. 100 డిగ్రీలవరకూ జ్వరం వస్తున్నది. దగ్గు కూడా వున్నది. డా॥ రఘునాథ్ శరన్‌గారు, దామోదర్‌గారు చికిత్స చేస్తున్నారు.

మదరాసు రేడియో

జూలై 10 బుధవారము

(వి. యం. యం. 211 మీ) ఉ॥ 7-30 పి. సీతారామయ్యచౌదరి 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టాకీరికార్డులు. 8-30 టి. ఆర్. రత్నవేలు మొదల్యారు (పిడేలు) మ॥ 12-30 హైస్కూళ్ళకుగాను ఆంగ్లమున ప్రసారం 1-30 ఆంగ్లమునవార్తలు 1-40 రికార్డులు. 2-15 హైస్కూళ్లకుగాను తెలుగులో ప్రసారం 2-45 టి. సూర్యకుమారి రికార్డులు సా॥ 4-30 పళని ఆర్. భాగీరథి 5-30 సి. కదిరివేలుపిళ్ల (నాగస్వరం) 6-20 ఆర్. సుందరరాఘవన్ 7-15 నారాయణరావు వ్యాస్ రికార్డులు. 7-45 రికార్డులు రా॥ 8-0 రామలక్ష్మణుడు. (తెలుగులో చిన్నకథ) 8-15 రాగం. తాన, పల్లవి మంచలజగన్నాథరావు (వీణ) 9-0 ఆంగ్లమునవార్తలు 9-40 టి. కుప్పురావు (క్లారియనెట్) 10-0 కే. వెంకట్రామయ్యర్.

మదరాసు 2. ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులోవార్తలు సా॥ 6-30 గ్రామీయులకై తెలుగులో ప్రసారం 7-30 సంపూర్ణజీవనానికి సాధనాలు. తగిన పని. తెలుగులో శ్రీ టి. విశ్వనాథంగారి ప్రసంగం.

తిరుచినాపల్లి

సా॥ 5-0 రా॥ 8-30 యం. యస్. నాగనాథ అయ్యర్ సా॥ 7-45 శారదా అనంతరామన్ రా॥ 10-0 యూరోపియన్ సంగీతం రికార్డులు.

మదరాసు ధరలు

మ. సు, జూలై 8

వెండి పెనగి (ప్రతి [illegible]) క్రొత్తరకం [illegible] మదరాసులు 98-0-0, 101-0-0 ఇంగ్లీషు కాంది (500 [illegible]) [illegible] 220-0-0 [illegible] 88 [illegible] ఇంగ్లీషు కాంది 500 [illegible] 270-0-0 చక్కెర పరాసపేట 54-10-8 కామ్పూర్ 52-13-0, 53-2-0. ఉయ్యూరు 54-1-3.

బంగారు వెండి [illegible] 1 తులము [illegible] 66 0-0 [illegible] బంగారు 97-12-0 [illegible] 96 12-0 [illegible] 100 తు (గడి) 164-0-0 తులం వెండి 1 8 1 11-0.

నూలుధరలు

మధురమిల్సు.—20 నెం. బూడిదరంగు (10 పా) రూ. 12-1-0 40 నెం. బూడిదరంగు (10 పా) 17-14-0, 60 నెం. బూడిదరంగు (5 పా) మొదటిరకం 18-4-0, డిటో 2 వ రకం 16-9-6, 80 నెం. బూడిదరంగు (5 పా) 24-4-0. కోయంబత్తూరుమిల్సు.— 40 నెం. కామధేను (10 పా) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10 పా) 17-4-0. 60 నెం. కోతారి మొదటిరకం (5 పా) 18-4-0. 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పా) 18-4-0. 60 నెం. (5 పా) పరయూసీరు 2వ రకం 16-9-6 80 నెం. ఇతరరకాలు (5 పా) 24-4-0. రైల్వేరేట్లు యితర ఖర్చులు ప్రత్యేకం.



